https://teluguislam.net



# మఖామె మహ్మూద్

**62 వ అంశం :** మఖామె మహ్మూద్ అనేది సిఫారసుకు సంబంధించిన అత్యున్నత స్థానం. ప్రళయదినాన ఆ స్థానం దైవప్రవక్త (సల్లం)కు లభిస్తుంది.

﴿ وَ مِنَ اللَّيْلِ فَتَهَجَّدْ بِهٖ نَافِلَةً لَّكَ عَسٰى اَنْ يَّبْعَثَكَ رَبُّكَ مَقَامًا مَّحْمُوْدًا ۝﴾ (79:17)

"(ఓ ప్రవక్తా!) రాత్రిపూట తహజ్జుద్ నమాజు చెయ్యి. ఇది నీకు అదనపు నమాజు. నీ ప్రభువు నిన్ను ప్రశంసనీయమైన ఉన్నత స్థానం (మఖామె మహ్మూద్) పై ప్రతిష్ఠింప జేయటం అసంభవం ఏమీ కాదు." *(బనీ ఇస్రాయిల్-79)*

عَنْ كَعْبِ بْنِ مَالِكٍ رَضِىَ اللهُ عَنْهُ عَنِ النَّبِىِّ ﷺ قَالَ ((اِذَا كَانَ يَوْمَ الْقِيَامَةِ كُنْتُ اَنَا وَ اُمَّتِىْ عَلَى تَلٍّ فَيَكْسُوْنِىْ حُلَّةً خَضْرَاءَ ثُمَّ يَأْذَنُ لِىْ تَبَارَكَ وَ تَعَالٰى اَنْ اَقُوْلَ مَا شَاءَ اللهُ اَقُوْلُ وَ ذٰلِكَ الْمَقَامُ الْمَحْمُوْدُ.)) رَوَاهُ الْحَاكِمُ (1) (صحيح)

హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన నేనూ మరియు నా అనుచర సమాజం ఓ గుట్టపైన నిలబడి ఉంటాం. దేవుడు నాకు ఓ జత ఆకుపచ్చని దుస్తులు అనుగ్రహిస్తాడు. తర్వాత నాకు మాట్లాడేందుకు అనుమతిని ప్రసాదిస్తాడు. నేను దేవుడు తలచినది మాట్లాడతాను. 'మఖామె మహ్మూద్' అంటే అదే! *(హాకిమ్-సహీహ్)*[1]

**63 వ అంశం :** ప్రళయదినాన దేవుని ఔన్నత్యానికి, ఆయన ఆగ్రహానికి భయపడి దైవప్రవక్తలందరూ సిఫారసు చేయటానికి వెనుకాడినప్పుడు ముహమ్మద్ (సల్లం) తనకు లభించే "మఖామె మహ్మూద్" పదవి ఆధారంగా మహోన్నతమైన దైవసన్నిధిలో సిఫారసు చేయటానికి సాహసించగల్గుతారు.

గమనిక: 31వ అంశంలోని హదీసు చూడండి.

**64 వ అంశం :** 'మఖామె మహ్మూద్'పై గతించిన, భవిష్యత్ తరాల మానవులందరూ ఈర్ష్య చెందుతారు.

قَالَ حُذَيْفَةُ رَضِىَ اللهُ عَنْهُ فَذٰلِكَ الْمَقَامُ الْمَحْمُوْدُ الَّذِىْ يَغْبِطُهُ الْاَوَّلُوْنَ وَالْاٰخِرُوْنَ . رَوَاهُ الْبَزَّارُ (1) (صحيح)

హజ్రత్ హుజైఫా (రజి) ఉవాచ:- మఖామె మహ్మూద్పై గతించిన, భవిష్యత్ తరాల మానవులందరూ అసూయ చెందుతారు. *(బజ్జార్-సహీహ్)*[2]

---

*1) అల్ బానీగారి కితాబుస్సున్నహ్ గ్రంథం 785 వ హదీసు. 2) అల్‌బానీ గారి కితాబుస్సున్నహ్ గ్రంథం 789వ హదీసు.*